RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్　సంచిక01　సంపుటి41　పేజీలు08　ఆదివారం 27 జూలై 2025


# వదిలిపెట్టం..

## మిత్తితో సహా చెల్లిస్తం



ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌లోని ఇతర నేతల మాటలు చూస్తుంటే మేడిగడ్డ పగుళ్ల వెనక కుట్ర ఉన్నదని అనిపిస్తున్నదని చెప్పారు. పిల్లర్ల వద్ద శబ్దం వచ్చిందని అప్పట్లో కొందరు చెప్పినా ఎన్నికల హడావుడిలో పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు నిజమని అనిపిస్తున్నదని పేర్కొన్నారు. చంద్రబాబు కోవర్టు రేవంత్‌రెడ్డి గోదావరి నీళ్లను ఆంధ్రకు అప్పగిస్తున్నారని విమర్శించారు. సముద్రంలో కలిసే గోదావరి మిగులు జలాల విషయంలో కేంద్రం నోరు విప్పాలని, తెలంగాణ వాటా తేలుస్తూ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పెడుతూ రేవంత్ తొత్తుల్లా వ్యవహరిస్తున్న పోలీసులు, అధికారుల పేర్లను బీఆర్ఎస్వీ నేతలు రాసిపెట్టుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మిత్తితోసహా చెల్లిస్తామని హెచ్చరించారు.

# వాళ్లకి రూ.5లక్షలు ఇస్తాం..

### మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన



ప్రజా గొంతుక డెస్క్ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.అర్హత కలిగిన లబ్ధిదారులు ఆగస్టు 15లోపు ఇళ్లు కేటాయించాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు.ఎప్పుడు దరఖాస్తు చేశారనేది కాకుండా నిజమైన పేదలకు మాత్రమే ప్రాధన్యత ఇవ్వాలన్నారు.



# దమ్ముంటే రా.. నీ సవాల్ స్వీకరిస్తున్నా..

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రమేష్ చేసిన ఆరోపణలపై కేటీఆర్ స్పందించారు. సీఎం రమేష్ చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నట్లుగా ఎక్స్ వేదికగా తెలిపారు. సీఎం రమేష్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి వస్తే చర్చలకు తాను సిద్దమని ప్రకటించారు. సీఎం రమేష్, – సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే.. హెచ్ సి యు రూ. 10000 కోట్ల స్కాం పైనా.. రూ. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండిటిపైనా కలిసి చర్చకు తాను సిద్ధమని కేటీఆర్ ట్వీ లో తెలిపారు




# రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం

ప్రజా గొంతుక డెస్క్ మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ పథకం ఏ ఒక్క జిల్లాకో పరిమితం కాదని పేర్కొన్నారు.రాష్ట్రంలో 5 రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ తో చర్చించినట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# క్యాంటీన్లలో రూ.5 కే టిఫిన్లు

ప్రజా గొంతుక డెస్క్ రూ.5 కే భోజనం అందజేస్తున్న ఇందిరమ్మ క్యాంటీన్లలో ఇకమీదట అల్పాహారం (టిఫిన్లు) కూడా అందుబాటులోకి రానున్నాయి. అన్ని అనుకున్నట్లు కుదిరితే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచే ఉదయం టిఫిన్ వడ్డించాలని అధికారులు నిర్ణయించారు.మేరకు జీహెచ్ఎంసీ కసరత్తు వేగవంతం చేసింది. రూ.5భోజనం అందిస్తున్న కేంద్రాల్లోనే అల్పాహారం కూడా అందుబాటులో ఉండనుంది




# దేశానికి ఆదర్శంగా తెలంగాణ

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో మొదటిసారిగా, సమగ్రంగా కులగణన చేపట్టామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు.



# మద్దతిచ్చినందుకు చింతిస్తున్నా

ప్రజా గొంతుక డెస్క్ నీతీశ్‌సర్కారుకు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని కేంద్రమంత్రి, ఎల్‌జేపీ (రాంవిలాస్) పార్టీ అధినేత చిరాగ్ పాసవాన్ అన్నారు.తాజాగా బిహార్‌లో పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థిని స్పృహతప్పి పడిపోగా.. అంబులెన్స్‌లో ఆమెపై అత్యాచారం జరిగిన ఘటన దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై చిరాగ్ స్పందిస్తూ సర్కారుపై విమర్శలు గుప్పించారు. "నేరస్థుల ముందు బిహార్ యంత్రాంగం తేలిపోతోంది. హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ నేరాలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అనిపిస్తోంది. క్రైమ్ రేటును ప్రభుత్వం తగ్గించలేకపోతోంది. బిహార్‌లో ప్రజలు సురక్షితంగా ఉండలేకపోతున్నారు. ప్రజలను రక్షించలేని స్థితిలో ఉన్న ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నందుకు అసంతృప్తిగా ఉంది. ఇకనైనా ప్రభుత్వం మేలుకోవాల్సిన సమయం వచ్చింది. నేరాల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలి" అని చిరాగ్ పాసవాన్ విమర్శించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 27 జూలై 2025

## చలో వేములవాడ తరలిన మున్నూరు కాపులు.

### మున్నూరు కాపులపై రాజకీయంగా చిన్నచూపు తగదు.

### రాష్ట్ర మున్నూరు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూలై 26: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం,రామాయంపేట, నర్సాపూర్, కౌడిపల్లి, వెల్దుర్తి, శివంపేట, కొల్చారం, తదితర మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ తరలి వెళ్లారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని, అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామి వారి దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు, గ్రామ,మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు.ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్,దేమే యాదగిరి,వీర్ కుమార్,పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం,జి మహేష్, ఏ కుశయ్య,ఏ రాజు,లతో పాటు కుల పెద్దలు,సంఘ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మర్రిగూడ డిప్యూటీ తహసిల్దార్ గా గూడపూరి నిర్మల దేవి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ డిప్యూటీ తాసిల్దార్ గా గూడాపురి నిర్మల దేవి బాధ్యతలు స్వీకరించారు .గతంలో ఆమె చండూర్ డివిజన్ డిప్యూటీ తహసిల్దార్ గా పని చేశారు .మర్రిగూడెం మండలంలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహించిన, చంద్రశేఖర్ బదిలీపై చండూరు తహసిల్దార్ కార్యాలయానికి ఇన్చార్జి తహసిల్దార్ గా బదిలీపై వెళ్లారు.



## రాత్రికి రాత్రే గేదెలు మాయం

### - గాగిల్లాపుర్ గ్రామంలో రైతు ఆవేదన.



మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 26:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపుర్ గ్రామ నివాసి అత్కురి,పరుశురాములు యొక్క రెండు గేదెలు రాత్రికి రాత్రే మాయం అయ్యాయి. ఈ విషయం పై వారు మాట్లాడుతూ, జులై 12న శనివారం రాత్రి ఏడు గంటలకి తనకున్న రెండు గేదెలను బావి దగ్గర ఉన్నటువంటి కొట్టంలో తోలి, ఇంటికి వెళ్ళి మరల తిరిగి తెల్లవారుజామున బావి దగ్గరకు వచ్చేసరికి కొట్టం లో ఉండవలసిన రెండు గేదెలు మాయమయ్యాయని అన్నారు. ఆ సంఘటన స్థలంలో నాలుగు చక్రాల వాహనానికి సంబంధించిన గుర్తులున్నాయంటు, ఆ గేదెలు దొంగలింపబడ్డాయేమో అని ఆవేదన వ్యక్తం చేశారు, చుట్టు ప్రక్కల గ్రామాలలో ఎంత వెతికిన దొరకడం లేదన్నారు, వెంటనే సంబంధిత మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పిర్యాదు చెయ్యగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా చుట్టుప్రక్కల ఎవరికైనా రెండు గేదలు అనుమానస్పదం తో అగుపడినచో ఆ రైతు యొక్క నంబర్ కి కాల్ చేయగలరని తెలియజేశారు.మొబైల్ నంబర్::9505693427.



### పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

## తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ ను బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బిసి రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయి అలాగే దేశంలోని తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లు ఎందుకు ప్రవేశ పెట్టలేరో బీసీ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా దక్కకపోవడం బాధాకరం దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలే దేశాన్ని రాష్ట్రాన్ని 78 సంవత్సరాలుగా పాలిస్తున్నారు దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం అందని ద్రాక్షగా మారింది ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా సామాజిక న్యాయం అని అడుగుతున్నాం ప్రజాస్వామ్యంలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని రాజ్యాంగం చెప్తుంటే ఈ అగ్రకులాలు బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది ఇప్పటికైనా బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ అడ్వకేట్ కర్రె లచ్చన్న రాష్ట్ర నాయకులు గజేల్లి వెంకటయ్య జిల్లా కార్యదర్శి శాఖపురి భీమ్సేన్ నాయకులు అంకం సతీష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అండ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడెం గ్రామానికి మునుగోడు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొత్త రేషన్ కార్డులను పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్ రావు , మాధగోని శ్రీనివాస్ గౌడ్ ,మునుగోడు సోషల్ మీడియా కన్వీనర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన హరిశంకర్ గౌడ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 26 :మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు పెద్దగోని హరి శంకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా, అలాగే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన హరి శంకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, దేవన బోయిన కృష్ణ, కములయ్య గారి వెంకటేష్, వంజరి గౌరీ శంకర్, వర్రె మల్లేష్ యాదవ్, కొత్తపేట శివరామ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, లష్కరి ఆంజనేయులు, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ షబ్బీర్ పాషా, వర్రీ కార్తీక్, కములయ్య గారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



### న్యూ ఢిల్లీ “భాగీదారీ న్యాయ్ సమ్మేళన్”లో


## గంగుల అంజలి యాదవ్

ప్రజాగొంతుక కుత్బుల్లాపూర్కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ మెంబెర్ లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు తో ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమక్షంలో ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన ‘భాగీదారీ న్యాయ’ సమ్మేళనంలో తదితర డివిజన్ ల కార్పొరేటర్లతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజలి యాదవ్ మీడియాతో తెలియజేస్తూ... అణగారిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత, బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమంపై సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి,9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్, ఓబీసీల అభివృద్ధి కోసం మాట్లాడే ప్రతి గలం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు, బీసీ సంఘాల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేషన్ కార్డుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన రేషన్ కార్డులను వెంకటాపురం పంచాయతీ కార్యాలయం నందు గౌరవ పెద్దలు రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయటంజరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకర్ రెడ్డి వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి బూచసుపల్లి వెంకటరెడ్డి జంగా శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు నరాల గోపి రెడ్డి గ్రామీణ వైద్యులు మేకల రమేష్ కొరకొప్పుల వెంకయ్య రవి చిట్టి ఆంజనేయులు రమేష్ జోజి చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



### శోభ కిరాణ అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన

## మాజీ డిప్యూటీ మేయర్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శోభ కిరాణ అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్.ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్,మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు పూర్ణ,మల్లారెడ్డి, తిరుపతి,ప్రదీప్,మాధవ్ రావు, జితేందర్, రామ్ పర్వేష్, రవీందర్ రెడ్డి, సంపత్, బాలాజీ, రామ్, ఓం ప్రకాష్, బేతపూడి రాజు, మల్లేష్, రామ చారీ, కొండా బాబు,చారీ, స్వామి, బాల కోటయ్య, యజమానులు శోభ,ఉపేందర్,పవన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి.




(ప్రజ గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ )చందూర్: దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ సోషలిజం సెక్యులరిజం స్ఫూర్తితో వచ్చిన భారత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకురావాలని కుట్ర చేస్తుందని ఇది దేశ ప్రజలకు నష్టమని ప్రజలను విచ్ఛిన్నం చేసే మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాడాలని సిపిఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు.మర్రిగూడ మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ స్థాయి సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా రెండో క్లాసు మతం- మతోన్మాదం- ప్రతిఘటన అనే అంశంపై కార్యకర్తలకు క్లాస్ బోధించారు. ఈ క్లాస్ కు ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి వ్యవహరించారు.దేశంలో కార్పొరేట్ శక్తులతో స్నేహం చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనార్టీ వర్గాల మీద ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా దాడి చేస్తుందని తన దోపిడీ ప్రజలకు తెలియకుండా ఉండటం కోసం మతాన్ని రాజకీయ కోసం వాడుకొని ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందని ఆరోపించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక, ఒకే దేశం ఒకే ఎలక్షన్, ఒకే దేశం ఒకే మతం, ఒకే దేశం ఒకే భాష పేరుతో భారత ప్రజలపై ఆర్ఎస్ఎస్ తమ సిద్ధాంతాన్ని రుద్దడం ద్వారా ఈ దేశాన్ని మత రాజ్యాంగ చేయాలని కలలుగంటుందని అన్నారు. భారతదేశ ప్రజలు భిన్నత్వంలో ఏకత్వాన్ని కోరుకుంటారని లౌకికవాదానికి కేంద్రంగా ఇండియా ఉంది అని బిజెపి మతోన్మాద చర్యల్లో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా అనేకమంది సిపిఎం కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారని సమ సమాజం స్థాపన కోసం పార్టీ పనిచేస్తుందని అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, దామెర లక్ష్మి,ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, వేముల లింగస్వామి, యాసరాణి శ్రీను, నీలకంఠం రాములు, వల్లూరి శ్రీశైలం, రామలింగా చారి, కొమ్ము లక్ష్మయ్య, ఈరటి వెంకటయ్య, టేకుమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి, బొమ్మరగో ని నరసింహా, బండారు కృష్ణయ్య, రాఘవేంద్ర, కొట్టం యాదయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో సత్తా చాటుతాం

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు....

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. బోనకల్ మండల పరిధి లోని ముష్టికుంట్ల సీపీఐ గ్రామ స్థాయి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేసినప్పటికీ ఇందులో కొన్ని లోపాలు ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కొంతమంది అర్హులతో పాటు మరికొంత అనర్హులకు అందజేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. పదేళ్ల కాలం తర్వాత అర్హులకు రేషన్ కార్డులు మరి కొన్ని సంక్షేమపథకాలు అందడం అభినందనీయం అయినప్పటికీ ఇందులోకి దళారుల అండతో అనర్హులు అర్హులుగా మారుతున్నారని అన్నారు. ఆసరా పెన్షన్ రూ 4 వేలు కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు నెలకు రు.2500లు ఆటో కార్మికులకు రూ 10 వేలు భూమిలేని మహిళా వ్యవసాయ కార్మికులకు రూ 12వేలు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం జర్నలిస్టులకు ఇళ్లు ఇళ్ల స్థలాలు హామీలను ఇంకా నెరవేర్చలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ కార్యకర్తలు సిపిఐనీ బలోపేతం చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థ లలో కలిసి వచ్చే లౌకిక శక్తులతో పోటీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్ ఏ ఐ కె ఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావు డి హెచ్ పి ఎస్ నాయకులు కాకటి కరుణాకర్ మహిళ సంఘం నాయకురాలు కొంగర మధురం తదితరులు పాల్గొన్నారు.



# అధునాతన రోబోటిక్స్ వైద్య చికిత్స ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ, చికిత్స

### -జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జులై 26 ( ప్రజా గొంతుక )కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అనుభవం గల డాక్టర్ల బృందంచే ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేస్తూ..,. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాలలోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి" మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్,బూరుగుబావి హన్మంత్ రావు, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, సువర్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ రజిని అశోక్,డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్ డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డు ల పంపిణి

వెంకటాపురం //ప్రజా గొంతుక //వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యదూసేన్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా శనివారం వి ర్ కే పురం గ్రామపంచాయతీ చొక్కాల గ్రామంలో రేషన్ కార్డులు కొత్తగా వచ్చిన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. తర్వాత మండల అధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయలేదని మన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన రాష్ట్రంలోనే నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుస్సేన్ మండల నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు కళాధర్ సీనియర్ నాయకులు రంగనాథ్ నాయుడు యువ నాయకులు దర్ర రవి, పూసల ఆంజనేయులు, రమేష్, భార్గవ్ తదితరులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# గురుకులాలను సందర్శించిన తహసీల్దార్ రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న జ్యోతిబా పూలే మరియు సాంఘిక సంక్షేమ పాఠశాలలు కళాశాలలను మధిర మండల తహసీల్దార్ పరిశీలించడం జరిగింది. ఎడ తెరపి లేని వర్షాల నేపథ్యంలో మధిర మండలంలోని గురుకులాల్లో వసతులను పరిశీలించడం జరిగింది. వర్షాల వలన కలిగే వివిధ సమస్యలు వివరాలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్ తగు చర్యలను తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.



# అమ్రాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు సిద్ధం

## ప్రజా సమస్యలే బీజేపీకి విజయపథం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎం.కె. ఫంక్షన్ హాల్‌లో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల జరిగింది. మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూర్ జానకి మాట్లాడుతూ, "రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు బీజేపీకి అత్యంత కీలకంగా నిలవనున్నాయి. ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారు. అభివృద్ధి పనులు, నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తే గెలుపు ఖాయం," అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి సంకల్పాలను వివరించాలన్నారు. ప్రజల సమస్యలపై చొరవ తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తే, ప్రజలు మన పార్టీలో నమ్మకంతో ఉండగలరని తెలిపారు. మన ఐక్యతే మన బలం, మన కష్టమే మన విజయానికి దారి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, మాజీ మండల అధ్యక్షుడు గోలి రాజు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్, గాదె అశోక్, బట్టి పరమేష్, నోముల రాజు గౌడ్, నోముల శంకర్ గౌడ్, నోముల లక్ష్మీనారాయణ గౌడ్, కదారి లక్ష్మణ్, నితీష్, భరత్, అభిరామ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ జులై 26 ( ప్రజా గొంతుక )పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పారిశుధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కాలనీ భూమిని సర్వే చేసి బోర్డర్స్ ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ శివారు గ్రామం తొర్లపాడు ఎస్సీ కాలనీకి సంబంధించిన భూమి ప్రభుత్వ పట్టా భూమి అక్రమనకు గురైంది అక్రమణదారులు ఆక్రమించిన భూమిలో వ్యవసాయం చేస్తున్నారు.ఇట్టి ఎస్సీ కాలనీ భూమి సర్వే చేసి ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చుట్టూ బోర్డర్ ఏర్పాటు చేయాలని ఇట్టి భూమీలో కమ్యూనిటీ హాల్ లైబ్రరీ ఇతర అవసరాల ఏర్పాటుకు కేటాయించాలని ప్రజల కోరుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దాల ప్రభాకర్ అమరయ్య లాలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 27 జూలై 2025

## ప్రభుత్వం కల్పిస్తున్న "ఉల్లాస్,టాస్" దూర విద్య కార్యక్రమాలను వినియోగించుకుంటాం.




మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:26:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఉల్లాస్ టాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వరదరాజులు అధ్యక్షత వహించారు, పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు భాకి చంద్ర భాను, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాదవ మాధవ్ గారి సమక్షంలో వారు మాట్లాడుతు, దూర విద్య ద్వారా, చదువుకోలేనటువంటి మహిళలకు పురుషులకు ఉల్లాస్ మరియు టాస్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని, విద్యను అందరూ అందిపుచ్చుకోవాలని తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ పురుషుడు గతంలో చదువుకునేటువంటి అవకాశం లేనటువంటి అందరూ కూడా ఉల్లాస్,టాస్ కార్యక్రమం కింద అడ్మిషన్లు తీసుకొని పదవ తరగతి పరీక్షలు రాయవచ్చని తెలియజేశారు. 10వ తరగతి చదువుకున్నటువంటి వారికి దూర విద్య ద్వారా ఇంటర్మీడియట్ చేసుకునేటువంటి అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకొని మహిళలు పురుషులు అందరూ కూడా విద్యావంతులు, విజ్ఞాన వంతులు కావాలని తెలియజేశారు. ఇట్టి విషయం పై మహిళలు పురుషులు స్పందిస్తూ ఈ కార్యక్రమములో మేమందరము ఉల్లాస్, టాస్ లో అడ్మిషన్లు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంగు చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ సి.ఏ లు జయమ్మ,సవిత, మరియు బొమ్మ ఐలయ్య,సాయికిరణ్,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఘన విజయం సాధిస్తాం.

మర్రిగూడ మండలటిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య: నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టిడిపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని టిడిపి పార్టీ నాయకుడు పోలే మల్లయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ మర్రిగూడ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ లతోపాటు జడ్పిటిసి స్థానంలో కూడా ఘనవిజయం సాధించి తీరుతామని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు . భారత రాష్ట్ర సమితి ,కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు .భారత రాష్ట్ర సమితి పార్టీ, కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన పార్టీలని ఆయన తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ 10 సంవత్సరాల్లో వారి కుటుంబ సోపరిపరిపాలన అంకితం వరకే చేసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 19 నెలల కావస్తున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మాత్రం శూన్యమని తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రభుత్వాలపై నమ్మకం కోల్పోయిందని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే ఘనవిజయమని ప్రజలు కోరుకుంటున్నారు. రైతు భరోసా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేక రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.





## జి.వి అకాడమి మధిరలో విద్యార్థుల ఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు స్థానిక జి.వి అకాడమి మధిరలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు . మూడవ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రతి తరగతికి క్లాస్ లీడర్ కు మరియు పాఠశాల హెడ్ బాయ్ హెడ్ గర్ల్ కు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల హెడ్ బాయ్ గా పోతినేని హేమంత్ గెలుపొందగా పాఠశాల హెడ్ గర్ల్ గా షేక్ అఫ్రీన్ గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోపి చంద్. వెంపటి మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇవి దోహదపడతాయని విద్యార్థుల క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అలవరుచుకుంటారని ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని అన్నారు. గత మూడురోజుల నుండి విద్యార్థుల నామినేషన్లు స్క్రూటి ని ఎలక్షన్ ఆఫీసర్ ను నియమించి ప్రభుత్వం ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తుందో అదే విధంగా బ్యాలెట్ బాక్స్ లను స్వస్తిక్ ముద్ర బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నుకునేవిధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ సాదినేని రాజేశ్వరి పాఠశాల డైరెక్టర్ తేరాల శ్రీనివాస్ ప్రిన్సిపాల్. ఎం.సురేష్ బ్రాంచ్ హెడ్. ఎం. డి నహర్ సుల్తానా మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాల విద్యార్థుల దాహం తీర్చిన మరో భగీరథుడు

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిప్రజా గొంతుక న్యూస్ 26 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి పట్టణంలోని రాయరావు సరస్వతిప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ లను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌ను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై రాజిరెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ %–%"ఇప్పటివరకు తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మినీ ఆర్వో ప్లాంట్ ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇచ్చింది. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఎంతో కీలకంగా మారనుంది" అని అన్నారు.విద్యార్థులు స్పందిస్తూ %"ఇప్పటివరకు మేము బాటిల్ నీటిపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు కాలేజీలోనే స్వచ్ఛమైన నీరు లభించడం చాలా సంతోషకరం. ఆవుల రాజిరెడ్డి గారికి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ "విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తు నాకు చాలా ముఖ్యం. ఈ ప్లాంట్ ద్వారా కళాశాలలో 250 విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీటి లభ్యత కలగనుంది. ఇదే విధంగా కళాశాలకు సిసి రోడ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తానని రాజిరెడ్డి గారు తెలిపారు.



## సిపిఐ 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి.

జిల్లాకార్యవర్గసభ్యులు బచ్చనగోని గాలయ్య.ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ 29 వ తేదీన వలిగొండ లో నిర్వహించే సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు.నేడు చౌటుప్పల్ మండల కేంద్రంలో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం కోసం సీపీఐ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే%శీ%దుకు ప్రభుత్వాలు కృషిచేయాలనీ అన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు లని పూర్తిచేయాలనీ, అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పతకాలు అందేలా చేయాలని, పైరవీలు లేని పాలనను అందించాలని కోరారు. జిల్లా సమగ్రభివృద్ధి కోసం,ప్రజా పోరాటాల రూపకల్పనకు జిల్లా మహాసభ లో సుదీర్గంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని,ఈ మహాసభ కు జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏ ఐ వై ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన గ్రామస్తులు

గండీడ్ జులై 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లింగయ్య పల్లి గ్రామానికి చెందిన భక్తిమల్ల రామయ్య మరణించడంతో గ్రామస్తులందరు కలిసి 10000 రూ ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, మాజీ సర్పంచులు, దోమ వెంకటయ్య భక్తిమల్ల రాములు, గ్రామస్తులు, గోపికృష్ణ, చెన్నయ్య, శ్రీనివాసులు, వెంకటయ్య, నర్సింలు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు







## మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం జులై 26, మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 5 వ బ్లాక్లో ఉన్న మని కేబుల్ వద్ద గర్బజ్ పాయింట్ వద్ద రోజురోజుకు చెత్త పెరుగుతుంది అని,దాని వల్ల దుర్వాసన వచ్చి చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఈరోజు ఉదయం 06:00 గంటలకు మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ అనే బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసి ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ కేశవులు,రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి,జిహెచ్ఎంసి శానిటేషన్ జవాన్ పవన్,ఎస్ఆర్పి మల్లికార్జున్,రాంకీ విభాగ అధికారులు,సిబ్బంది తో కలిసి ఇబ్బంది ఉన్న ప్రదేశంలో పర్యటించి,వెంటనే గార్బేజ్ పాయింట్ తొలగించి చెత్త వెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలి అని,ఎవ్వరైనా అతిక్రమిస్తే కఠిన చర్య తప్పదని హెచ్చరించిన కార్పొరేటర్ .అలాగే బస్తీ లో ఇంకా ఎం అయినా సమస్యలు ఉన్నాయి బస్తీ లో తిరిగి తెలుసుకున్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు.వారితో నాగరాజు,ఎర్ర దశరథ్,రామకృష్ణ,చంద్రకళ,శోభ,సాగర్,అనిల్,బస్తీ వాసులు.

## వెంకటేశ్వర ఆలయంలో కొత్త కమిటీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు జూలై 25, ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కార్యవర్గాన్ని సన్మానించిన మాదిరి పృథ్వీరాజ్, పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని ఆల్విన్ కాలనీ లో నూతనంగా ఏర్పడినటువంటి కాలనీ కార్యవర్గాన్ని శుక్రవారం సాయంత్రం ఆల్విన్ కాలనీలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేయించి, కార్యవర్గానికి దేవుడు అన్ని విధాలుగా బలం చేకూర్చాలని దేవుడికి ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతనంగా ఎన్నికైనటువంటి కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించిన మాదిరి పృథ్వీరాజ్ . అలాగే అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి సత్యనారాయణ కి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , సెక్రెటరీ లక్ష్మారెడ్డి కి, కోశాధికారి ఆంజనేయులు కి, సభ్యులు హైమావతి , అనిత , సుందరి , సులోచన , పెంటయ్య, శంకరయ్య , నాగభూషణం కు శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఐటిఐ లో నూతన కోర్సులు అడ్వాన్స్ టెక్నాలజీ,






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు జూలై 25, పటాన్చెరు విద్యార్థులకు శుభవార్త,టాటా సంస్థ ఆధ్వర్యంలో పటాన్చెరు ఐటిఐ లో నూతన కోర్సులు,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వ ఐటిఐలు,ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు.క్యాంపస్ ప్లేస్మెంట్ అని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో తెలుపడం జరిగింది.రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ లో ఉన్న పటాన్చెరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను ముఖ్య అతిథులుగా ఎం.ఎల్.ఎ ,కార్పొరేటర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ తో పాటు ఏటీసీ లో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను తెలుసుకున్నారు.ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్,అడ్వాన్స్ సిఎంసి మిషన్,ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్,ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్,బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్,వడ్డువేరు ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాల్లో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు.పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు.ప్రతి సంవత్సరం పైన పేర్కొన 6 కోర్సుల్లో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు.

# సైనికుల త్యాగాలకు ప్రతిబింబం

# కార్గిల్ దివస్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా జూలై 26, శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో కలెక్టర్ కుమార్ దీపక్ డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి కార్గిల్ దివస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైనికుల త్యాగాలకు ప్రతిబింబం కార్గిల్ దివస్ అని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి లక్ష్మిపురం గ్రామానికి చెందిన గొట్టేముక్కల భాస్కర్ రెడ్డి కూతురు మొదటి సంవత్సర బర్త్డే వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి ఒలిగే నర్సింగరావు ఇంగోలి రాజేశ్వరరావు డైరెక్టర్ రామారావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య నర్సంపేట బ్లాక్ యుత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి మట్ట రమేష్ మండల యూత్ నాయకులు హుస్సేన్పల్లి విరాట్ కొలుగూరి కరుణాకర్ కొరకల ప్రశాంత్ కొలుగూరి సుమంత్ గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నం చిరంజీవి నగరబోయిన నరసయ్య సర్వర్ తదితరులు పాల్గొన్నారు

# కోరపల్లి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులు అందరికీ మోడీ కానుకగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మ దినోత్సవ సందర్భంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆ ప్రోగ్రాం లోని భాగంగానే కోరపెల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం తర్వాత జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ స్కూల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూలు దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాలు లేక ఆటోలో బస్సులో వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు విద్యార్థులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని టెన్త్ బాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదని సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిలను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావుఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి ఈశ్వర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు గిరవైన ఐలయ్య యాదవ్ మండల కార్యదర్శి సమ్మయ్య ఇల్లందుల రాజమల్లు రాజమౌళి బూత్ అధ్యక్షులు గుడ్ల రాజుకుమార్ రవి బండారిశ్రీనువాస్ రాకేష్ మేకల రాజు కొండవీన శ్రీను ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య సారు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు





## తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యార్థి సదస్సు

# నర్సంపేటబిఆర్ఎస్వి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట బిఆర్ఎస్ సీనియర్ నేత %ం% నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకుబిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర ఆధ్వర్యంలోఉప్పల్ మల్లాపూర్ వేదికగా జరుగుతున్న బిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి విద్యార్థి అవగాహన సదస్సు సమావేశంలో పాల్గొన్న నర్సంపేట బీఆర్ఎస్వీ నాయకులుసీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ...బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని %ం% అందజేసిన సంక్షేమ పథకాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న నేటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా..ఎన్నికల సమయంలో విద్యార్థిని విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి %ం% ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి..విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి..జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు సరైన రీతిలో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పబోతున్నామని టిఆర్ఎస్వి రాష్ట్ర విద్యార్థుల సమావేశం వేదిక ద్వారా తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ కన్వీనర్ సదరం వినయ్ కుమార్, పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్, టిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు కందికొండ తిరుపతి, బిఆర్ఎస్వి నాయకులు కాలే రాజు, ఎర్నం మధుసూదన్,పొనకంటి రవీందర్ ,బానోతు సురేష్ నాయక్,ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నారు

# బిఅర్ఎస్ చేస్తున్న వదంతులు నమ్మవద్దు...

రైతులు తప్పుదోవ పట్టేలా వ్యవహరించకండి.బిఅర్ఎస్ చేస్తున్న యూరియా కొరత అంటూ వదంతుల పై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ప్రజల్లో పెరుగుతున్న సానుకూలతను జీర్ణించుకోలేని ప్రతిపక్షంలోని కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని,రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని,యూరియా సరిపడా యూరియా అందిస్తుంది. రైతులకు కావలసినంతా కొరత లేకుండా ఎప్పటికప్పుడు కేంద్రం తో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం చూస్తుందని పాండురంగా రెడ్డి వెల్లడించారు కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలో నిలబడుతున్నారని ప్రచార మాద్యమాలలో, సోషల్ మిడియాలో విష ప్రచారం చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ,,,ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంతలా వ్యవహారిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని ఎప్పటి కప్పుడూ మాట్లాడుతున్నారని తెలిపారు.ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు.రైతులకు తగినంత యూరియా ఉందన్నారు..రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగా రెడ్డి అన్నారు...



కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్






# దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లులు అర్పించిన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన చొప్పరి బాబు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందచేసిన బిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాంఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు నెదురు రాజేందర్ మహ్మదాపురం బూత్ అధ్యక్షులు ముద్రబోయిన రాంరాజ్, ఎద్దు కృష్ణంరాజు, సీనియర్ నాయకులు గోగుల రాజిరెడ్డి,బూర్ల రవి, శ్రీరామోజు గురుమూర్తి, వాసం శంకర్, కానుగుల సురేష్, రెడ్డి శివ,ఎలకంటి నాగరాజు చొప్పరి చిరంజీవి, చొప్పరి దేవరాజు, సాంబయ్య, రవి మరియు యువమోర్చ నాయకులు ఎద్దు శ్రీధర్, తాడబోయిన వినయ్, కార్తీక్, ఎద్దు బన్నీ, సన్నీ, చిలువేరు రాకేష్, పెండ్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు

# కోళ్ల పడకల్ గ్రామంలో మైసమ్మ, పోచమ్మ బోనాల మహోత్సవాలు: ఎలుకటి రఘుపతి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ పెద్దలు నిర్ణయించిన తేదీల ప్రకారం ఆలయాలకు చెందిన మైసమ్మ ఈదమ్మ బోనాలు నేడే ఆదివారం,అలాగే పోచమ్మ బోనాలు రేపు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుగనున్నాయి.ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు,మహిళలు,యువకులు,గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి (బీఆర్ఎస్) తెలియజేశారు.గ్రామంలో భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొంది.



# శ్రావణమాస మహోత్సవముల ఆహ్వానపత్రికఆవిష్కరించిన రాపోలు రాములు, దానగళ్ళ యాదగిరి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి

న్యూస్ టుడే బోడుప్పల్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ రాపోలు రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి చేతుల మీదుగా శ్రావణమాస మహోత్సవముల ఆహ్వానపత్రిక ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ధర్మకర్త రాపోల్ శంకర్ మాట్లాడుతూ శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రావణమాస మహోత్సవం అనేది 25శుక్రవారం జులై నుండి23 శనివారం వరకు శ్రావణమాసం ముగింపు కార్యక్రమాలు ఎంతో అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కీసర గుట్టనందు జరుగుతున్నాయి. ఈ శ్రావణమాస నిత్య పూజా కార్యక్రమాలు ప్రతిరోజు జరిగే కార్యక్రమాలు లడ్డు ప్రసాదము, పులిహోర ప్రసాదం ,వడ ప్రసాదము, అభిషేకము ,శాశ్వత కళ్యాణమునకు, శాస్త్రత రుద్రవీణ, శాశ్వత నిత్య పూజ ఇలా అనేక రకాల కార్యక్రమాలన్నీ కూడా కీసరగుట్టలో జరుగుతున్నాయి కావున ఈ శ్రావణమాసాన్ని పాటించే ప్రతి ఒక్క భక్తులు ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోగలరని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాను. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కొండ శ్రీనివాస్, బూసి భాగవవంతం,బాలస్వామి, మల్లె పాక శంకర్ ,మంచినీళ్ల శ్రీనివాస్ ,మల్లె పాక శేఖర్, శివ, శంకర్, నగేష్ భీమ్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 27 జూలై 2025

# ధైర్యసాహసాలు,పరాక్రమం,త్యాగం,వ్యూహాత్మక పట్టుదల, దౌత్య విజయానికి ప్రతీకయే కార్గిల్ యుద్ధం.

పాకిస్తాన్‌పై భారతదేశం సాధించిన చిరస్మరణీయ విజయమె కార్గిల్ విజయ్ దివస్. యుద్ధంలో అమరులైన భారత జవాన్ల ధైర్యసాహసాలను మరోసారి గుర్తు చేసుకుందాం.! రేపటి తరానికి,నేటి యువత,విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. సేకరణ,వ్యాసం రచన, సీనియర్ జర్నలిస్ట్,, చిక్కిరి శ్రీకాంత్   ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం



సరిహద్దుల్లోని వ్యూహాత్మక ప్రాంతాలను ఆక్రమించుకుని,పట్టుసాధించుకోవడమే లక్ష్యంగా పాకిస్తాన్ పన్నిన కుట్రను భారత సైన్యం పటాపంచలు చేసిన ఘటనకు సాక్ష్యమే కార్గిల్ యుద్ధం.1999లో జరిగిన ఈ యుద్ధంలో పాకిస్తాన్‌కు చావు దెబ్బతగిలింది.ఉగ్రవాదుల వేషంలో భారత భూభాగంలోకి ప్రవేశించిన పాక్ సైనికులు..భారీ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు.అయితే పాక్ పాచికలను పారకుండా చేసిన ఇండియన్ ఆర్మీ..ఆపరేషన్ విజయ్ పేరుతో.. వారిని తరిమికొట్టింది. ఈ కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌ను మట్టికరిపించేందుకు భారత్ ఎలాంటి వ్యూహాలు అనుసరించింది. పాకిస్తాన్ దెబ్బను సమర్థవంతంగా ఎలా తిప్పికొట్టింది. భారత సైనికులు ప్రాణాలకు తెగించి.. చేసిన పోరాటానికి సంబంధించిన విషయాలను 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా తెలుసుకుందాం.దేశ విభజన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధాల్లో కార్గిల్ యుద్ధం చరిత్రలో నిలిచిపోయింది. ఇది జరిగి పాతికేళ్లు పూర్తయినా...ఇప్పటికీ ఆ యుద్ధంలో భారత సైనికులు చూపించిన తెగువ,పోరాటపటిమ, వారి వీరత్వం గురించి కథలు కథలుగా చెప్పుకుంటూనే ఉన్నాం. కార్గిల్ యుద్ధంలో భారత్ విజయానికి గుర్తుగా.. ఏటా జూలై 25వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం. 1971 తర్వాత భారత్-పాక్ మధ్య జరిగిన భారీ సైనిక పోరాటం ఇదే. ఈ కార్గిల్ యుద్ధం.. దౌత్యపరంగా,అంతర్జాతీయంగా మన దేశానికి పెను సవాలును విసిరింది. పాక్ పన్నాగాలను పసిగట్టడంలో భారత ఇంటెలిజెన్స్ సంస్థలు మొదట్లో విఫలం అయినా.. యుద్ధ క్షేత్రంలో మాత్రం.. సైనికులు భారత్ సత్తా ఏంటో పాకిస్తాన్‌కు రుచి చూపించారు.కార్గిల్ యుద్ధంలో భారత్ ఎలాంటి వ్యూహాలు అనుసరించింది.. పాక్ దెబ్బను ఎలా తిప్పికొట్టింది?అసలేం జరిగింది?1999లో భారత్ సరిహద్దుల్లో కీలకంగా, వ్యూహాత్మకంగా ఉన్న సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని ఆక్రమించుకునేందుకు పాక్ భారీ కుట్రకు తెరలేపింది. లధఖ్‌లోని కార్గిల్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైనికులు.. ముజాహిదీన్ వేషంలో అత్యంత ఎత్తైన కొండ ప్రాంతాల్లోకి చొరబడ్డారు. అక్కడ క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. స్థానికంగా ఉండే గొర్రెల కాపరులు.. పాకిస్తాన్ క్యాంపులను గుర్తించి.. ఆ సమాచారాన్ని భారత సైన్యానికి అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న కొంతమంది ఇండియన్ ఆర్మీ.. మొదట వారిని ఉగ్రవాదులు అని భావించాయి.కానీ ఆ తర్వాత...వారు ఉగ్రవాదుల వేషంలో ఉన్న పాకిస్తాన్ సైనికులు అని గుర్తించారు.1999 మేలో ప్రారంభమైన కార్గిల్ యుద్ధం..జూలై 25వ తేదీతో ముగిసింది.పాక్ సైన్యాన్ని గుర్తించేందుకు వెళ్లిన ఐదుగురు సైనికులను మొదట బలితీసుకున్నారు.ఆ తర్వాత ముఖ్యంగా ద్రాస్,కక్సర్,బటాలిక్, ముష్కో సెక్టార్లలోని వ్యూహాత్మక శిఖరాలను పాకిస్తాన్ ఆర్మీ ఆక్రమించింది.ఆపరేషన్ విజయ్ ప్రారంభించిన భారత్‌సరిహద్దుల్లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న భారత్.. పాక్ సైన్యాన్ని తరిమికొట్టేందుకు ఆపరేషన్ విజయ్ మొదలుపెట్టింది.భారీగా సైనికులు,ఆయుధాలు,మందుగుండు సామగ్రిని యుద్ధ ప్రాంతానికి తరలించింది. అయితే మొదట్లో భారత్‌కు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి.ఎందుకంటే పాకిస్తాన్ సైన్యం.. ఎత్తైన కొండలపైన ఉండగా.. భారత సైనికులు మాత్రం కింది నుంచి దాడి చేయడం వల్ల పట్టు సాధించలేకపోయారు.వీటికితోడు సియాచిన్ ప్రాంతంలో మంచు,చలి వంటి వాతావరణ పరిస్థితులను తట్టుకుని యుద్ధం చేయడం కష్టంగా మారింది.బోఫోర్స్‌ను రంగంలోకి దింపిన భారత్.!ఎత్తైన ప్రాంతం నుంచి పాక్ చేస్తున్న దాడులను నిలువరించేందుకు భారత సైన్యం బోఫోర్స్ హొవిట్జర్లు (బోఫోర్స్ ఫిరంగులు) రంగంలోకి దింపింది.ఇవి ఎత్తైన ప్రాంతాల్లో ఉన్న శత్రువుల బంకర్లపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి.. భారీ నష్టాన్ని కలిగించాయి.కార్గిల్ యుద్ధం చేసింది మేమే..ఎట్టకేలకు పాతికేళ్లకు ఒప్పుకున్న పాక్.!రంగంలోకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుండటంతో భారత వాయుసేన రంగంలోకి దిగింది.ఆపరేషన్ సఫేద్ సాగర్ పేరుతో శత్రు స్థావరాలపై వైమానిక దాడులకు దిగింది.కార్గిల్ అంటే ఎత్తైన భూభాగం,ఇరుకైన లోయలు,పాకిస్తాన్ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ దాడులు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు పెను సవాళ్లను విసిరాయి. దీంతో మొదట్లోనే ఇంజిన్ వైఫల్యం కారణంగా ఐఏఎఫ్ ఒక మిగ్-27 ఫైటర్ జెట్‌ను కోల్పోయింది. దాని పైలట్ నచికేతను పాకిస్తాన్ యుద్ధ ఖైదీగా బంధించింది. ఇక మరో మిగ్-21 యుద్ధ విమానాన్ని పాక్ దళాలు కూల్చివేయడంతో దాని పైలట్ అజయ్ అహూజా అమరుడయ్యాడు.యుద్ధంలో వ్యూహాలు మార్చిన ఐఏఎఫ్.!మొదట్లోనే ఎదురుదెబ్బలు తగలడంతో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వ్యూహాలను మార్చేసి యుద్ధాన్ని కొనసాగించింది. శత్రుదేశం క్షిపణులకు చిక్కకుండా ఉండేందుకు.. 32 వేల అడుగుల ఎత్తు నుంచి దాడులు చేయడం ప్రారంభించింది. మిరాజ్ 2000 వంటి అధునాతన ఫైటర్ జెట్లు లేజర్ గైడెడ్ బాంబులను ఉపయోగించి పాకిస్తాన్ సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయి.దీంతో అప్పటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ కార్గిల్‌లో యుద్ధం లాంటి పరిస్థితిని ప్రకటించారు.చైనా 'వాటర్ బాంబ్'.. బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్, భారత్‌కు ఎలాంటి ముప్పు పొంచి ఉంది?పట్టుబిగించిన భారత్‌పాకిస్తాన్ సైన్యం ఆక్రమించిన టోలోలింగ్ శిఖరాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని.. కార్గిల్ యుద్ధంలో ఇండియన్ ఆర్మీ తొలి విజయాన్ని దక్కించుకుంది.టోలోలింగ్ విక్టరీ.. భారత సైన్యానికి మాత్రమే కాకుండా.. యుద్ధంలో విజయం సాధించగలమని దేశ ప్రజలకు ధైర్యాన్నిచ్చింది.శ్రీనగర్-కార్గిల్-లేహ్‌లను అనుసంధానించే హైవేకు కీలకమైన పాయింట్‌గా టోలోలింగ్ శిఖరం ఉంటుంది.టైగర్ హిల్ సహా ఇతర శిఖరాలు ఇండియన్ ఆర్మీ స్వాధీనంటోలోలింగ్ విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో భారత సైన్యం టైగర్ హిల్, పాయింట్ 4875 (బాత్రా టాప్), పాయింట్ 5140 వంటి వ్యూహాత్మకంగా కీలకంగా ఉన్న శిఖరాలను తిరిగి స్వాధీనం చేసుకుంది.అందుకు భారత సైనికులు భీకర పోరాటం చేశారు.ఈ పోరాటంలోనే విక్రమ్ బాత్రా, మనోజ్ పాండే వంటి చాలామంది భారత సైనికులు ప్రాణాలు త్యాగం చేశారు.పాక్ రహస్యాలను గుర్తించిన భారత సైన్యంస్థానికంగా నివసించే ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించడంతోపాటు.. యుద్ధంలో పట్టుబడిన పాక్ చొరబాటుదారులను విచారణ చేసి.. భారత సైన్యం కీలక వివరాలను సేకరించింది. అదే యుద్ధంలో ఇండియన్ ఆర్మీకి బాగా ఉపయోగపడింది.అంతేకాకుండా పాకిస్తాన్ సైనికుల రేడియో కమ్యూనికేషన్‌లను ట్యాప్ చేసి.. వాటిని విశ్లేషించడం ద్వారా శత్రువుల కదలికలు, వారికి ఆయుధాలు ఇతర వస్తువులు సరఫరా అయ్యే మార్గాలను గుర్తించడం యుద్ధంలో భారత్ పైచేయి సాధించేందుకు దోహదపడ్డాయి. అదే సమయంలో పాక్ బలహీనతల గురించి కీలక సమాచారం అందింది.ఇంటెలిజెన్స్ లోపాలు సరిదిద్దుకోవడంభారత్, పాక్ సరిహద్దుల్లో ఇంతటి భారీ కుట్రకు తెరలేపినా.. దాన్ని ముందే పసిగట్టడంలో రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ ఘోరంగా విఫలం అయింది. పాక్ సైన్యం భారీ చొరబాటును ముందే గుర్తిస్తే.. ఇంతటి యుద్ధం జరిగేది కాదనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఈ సమస్యను భారత్ అధిగమించి.. యుద్ధంలో పోరాటం చేసింది. పాక్ సైన్యం చొరబాటు గురించి సమాచారం అందిన వెంటనే.. నిఘాను ఏర్పాటు చేసి.. ప్రతిస్పందించింది.పాక్‌పై అంతర్జాతీయ ఒత్తిడి తెచ్చిన భారత్‌ఒకవైపు సరిహద్దుల్లోకి చొరబడిన పాక్ సైన్యాన్ని తరిమికొడుతున్న భారత్.. మరోవైపు..అంతర్జాతీయంగా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావడంలో సఫలం అయింది. కార్గిల్ యుద్ధం సమయంలో దౌత్యపరంగా కీలక చర్యలు తీసుకుంది. భారత్ దౌత్యంతో పాకిస్తాన్ చొరబాట్లను అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని బేషరతుగా వెనక్కి రప్పించాలని.. అప్పటి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీవ్రంగా ఒత్తిడి చేశారు. ఒకవైపు అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడితోపాటు.. భారత సైన్యం చేస్తున్న దాడులను తట్టుకోలేకపోయిన పాక్ సైన్యం.. వెనక్కి తిరిగి పారిపోయింది.యుద్ధం ముగింపు, విజయ్ దివస్.!భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం పారిపోవడంతో 1999 జూలై 14వ తేదీన ఆపరేషన్ విజయ్ సక్సెస్ అయిందని ఇండియన్ ఆర్మీ అధికారికంగా ప్రకటించింది. ఇక చిట్టచివరి పాక్ సైనికుడిని భారత గడ్డపై నుంచి తరిమికొట్టిన తర్వాత.. జూలై 26వ తేదీన కార్గిల్ యుద్ధం ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు.దీంతో అప్పటి నుంచి ఏటా జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవాన్ల ధైర్యసాహసాలను కొనియాడుతున్నారు. కార్గిల్ యుద్ధం భారత సైన్యం అద్భుతమైన ధైర్యసాహసాలు,పరాక్రమం,త్యాగం, వ్యూహాత్మక పట్టుదల, దౌత్య విజయానికి ప్రతీకగా నిలిచింది..సేకరణ,వ్యాసం రచన, సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్,



## గిరిజన విద్యార్థులకు లక్ష రూపాయల సాయం

ప్రజా గొంతుక న్యూస్ జూలై 26/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఐదు ప్రాథమిక పాఠశాలలకు చెందిన 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్ లక్ష రూపాయల విలువైన నోటు పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీని ఉచితంగా పంపిణీ చేసింది. ఈ ఔదార్య కార్యక్రమం తిప్పకుంటా, గట్టుమల్ల, బాబోజీతండా, కొత్తూరు, బట్టుతండా ప్రాథమిక పాఠశాలల్లో జరిగింది.హైదరాబాద్‌కు చెందిన టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ వస్తువులను అందించారు. గతంలో కన్‌స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో గట్టుమల్ల పంచాయతీలోని గంగమ్మ కాలనీలో రూ. 2 లక్షలతో అంగన్‌వాడీ భవనం ఏర్పాటు చేసినప్పుడు, వాలంటీర్ రూప్లా నాయక్ ఈ విద్యార్థులకు బ్యాగులు అందించాలని కోరారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ విజ్ఞప్తి మేరకు, టీం సంభవ ఫౌండేషన్ విద్యార్థులకు బ్యాగులు, నోట్సులు, స్టేషనరీ అందించడమే కాకుండా, గంగమ్మ కాలనీలోని ప్రజలకు బట్టలు కూడా పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తమ వంతు సహాయ, సహకారాలు అందించడానికి ముందుంటామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు సత్యప్రసాద్, పృథ్వీ, పురుషోత్తం, దేవి పాల్గొన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా ఈ పంపిణీలో భాగస్వాములయ్యారు. ఈ చొరవ నిరుపేద గిరిజన విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, వారి భవిష్యత్తుకు భరోసానివ్వడానికి ఎంతగానో దోహదపడుతుందని స్థానికులు ప్రశంసించారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో మాక్ పోలింగ్

ఎన్నికల్లోఆరుగురు విద్యార్థులు పోటీ147 ఓట్ల మెజార్టీతో  గెలుపొందిన విద్యార్థిసుల్తాన్ అహ్మద్



నర్సాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర(1) పాఠశాలలో పాఠశాల విద్యార్థి నాయకులు సహాయ నాయకులకు మాక్ పద్ధతిలో అట్టహాసంగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. పాఠశాలలో ఈ మాక్ ఎన్నికలు నిజమైన ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఎన్నికల సిబ్బంది పాత్రను నిర్వహించటం విశేషం. పాఠశాల విద్యార్థి నాయకుడి బరిలో ఆరుగురు విద్యార్థులు పోటీ పడగా.అందులో 10వ. తరగతి విద్యార్థి సుల్తాన్ అహ్మద్ 147 ఓట్లు మెజారిటీతో పాఠశాల విద్యార్థి నాయకుడిగా గెలుపొందాడు.మరో విద్యార్థి జ్ఞానేశ్వర్ 107 ఓట్లతో సహాయ విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యాడు. మెదక్ జిల్లా మైనారిటీ  సంక్షేమ అధికారి జెమ్లా నాయక్.నర్సాపూర్ మైనారిటీ పాఠశాల1 ప్రిన్సిపల్ నసీమా షేక్ తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ మాక్ ఎన్నికలను సోషల్ ఉపాధ్యాయురాలు కె.రజని అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాల వసతులతో పాటు అద్భుతమైన విద్యను మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రజాస్వామ్య విలువలను నేర్పే విధంగా విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించేలా చేయాలని సూచించారు. ఈ మాక్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు.ఈ కార్యక్రమంలో.పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..గోలి ప్రభాకర్

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.. గుర్రంపోడు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్  అధ్యక్షతన మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు బిజెపి ఎస్సీ మోర్చ మాజీ  జిల్లా అధ్యక్షులు స్థానిక సంస్థల మండల ఎన్నికల ఇంచార్జి గోలి  ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలను మరియు జెడ్పిటిసి స్థానం ను బిజెపి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం  బిజెపి అని, కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని  ప్రజలను మోసం చేస్తుంది అని అందులో నుండి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుంది అని ప్రతి కార్యకర్త ఈ విషయాలను ఇంటింటికి తిరుగుతూ తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేరవేయాలని  ఎన్నికల్లో  గెలుపే లక్ష్యంగా  పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముస్కు పృథ్వీ ,మండల ప్రధాన కార్యదర్శి  జినుకల వెంకటేష్ , ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ ఐతరాజు నాగరాజు ,మండల సీనియర్ నాయకులు తెలుకుంట్ల రవి ,మండల ఉపాధ్యక్షులు గోగుల  రవి,మంటిపల్లి శేఖర్ ,  వెంకటాపురం శ్రీను,  కసర్ల నరేష్ , బొడ్డుపల్లి ప్రవీణ్,సిలివేరు కిరణ్ ,చంద్రమౌళి,గిరి పర్శరాములు ,వద్దెగోని మని,మట్టిపల్లి లింగయ్య,నాయిని వెంకట్ రెడ్డి, తవిటి   నాగరాజు,మామిడి నాగరాజు,నేతల భారత్,బొల్లి శంకర్,చందంపల్లి యాదగిరి,  తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కోళ్ల పడకల్ గ్రామంలో మైసమ్మ, పోచమ్మ బోనాల మహోత్సవాలు: ఎలుకటి రఘుపతి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ పెద్దలు నిర్ణయించిన తేదీల ప్రకారం ఆలయాలకు చెందిన మైసమ్మ ఈదమ్మ బోనాలు నేడే ఆదివారం,అలాగే పోచమ్మ బోనాలు రేపు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుగనున్నాయి.ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు,మహిళలు,యువకులు,గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి (బీఆర్ఎస్) తెలియజేశారు.గ్రామంలో భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొంది.



## జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆశీస్సులు తీసుకున్న బీజేపీ లీగల్ సెల్ శివానంద్

కుత్బుల్లాపూర్ జులై 26 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ లీగల్ సెల్ శివానంద్ మడపాటి తన పుట్టినరోజు సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శివానంద్ కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెల్పిన రాంచంద్ర రావు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్ , గిరివర్ధన్ , భరత్ సింహా రెడ్డి ,కన్వీనర్ శేఖర్ యాదవ్,కార్పొరేటర్ రావుల శేషగిరి,డివిజన్ అధ్యక్షులు కేశవ్,మణికంఠ, రాజేష్, కృష్ణారెడ్డి, ప్రసాద్, ప్రశాంత్, సిద్దార్థ భీమ్ రాజు,గజానంద్, శ్రీరాములు, రమేష్, శ్రీనివాస్ బలరాం,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ ఛాంపియన్స్ పాఠశాలలో ఘనంగా రెడ్ కలర్ డే కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులందరూ రెడ్ కలర్ దుస్తులు ధరించి అలరించారు.వివిధ రకాల రెడ్ కలర్ వస్తువులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే జరుపడం చాలా సంతోషంగా ఉందని,పాఠశాలలో చిన్నారులకు యాక్టివిటీ ఆధారిత విద్యను అందిస్తున్నామని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతంలో అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వారికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కడారి స్వామి,బండారు ఉపేందర్,నవీన్,నరేష్, పిల్లి పరిమళ,చంద్రకళ,రమాదేవి జిన్ని, సుబ్బి,జ్యోత్స్న,అఖిల,హసీనా, సోనాలి,జ్యోతి మరియు రొండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.



భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పని చేయాలి.మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పని చేయాలని పిలుపునిచ్చారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, గ్రామాల అభివృద్ధి మాత్రమే కాదు గ్రామీణ ప్రాంత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని వివరించాలి.బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులు,సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ నుండి,జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి కైవసం చేసుకోవాలన్నారు.అందుకుగాను బీజేపీ కార్యకర్తలు ఒక సైనికులుగా పనిచేసి పార్టీ నిర్ణయించిన నాయకుల గెలుపు కొరకు కృషి చేయలన్నారు.



## జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 26 ( ప్రజా గొంతుక )కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ .... నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినకాంగ్రెస్‌పార్టీ నాయకులు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:26
నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ మూడో వార్డ్ కి చెందిన పోతులపల్లి కాశమ్మ అనారోగ్యం కారణంగా ఈనెల 16%-07-%2025 నాడు స్వర్గస్తులైనారు,వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు 3000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బొంగరాల యేసురాజు,చిన్న, పొట్టేపాక ఏసు,దాసు కాశయ్య,నరేశ్, రవి,పాల్గొనడం జరిగింది



## ప్రజా గొంతుక కవి శీర్షిక

అనుమానం-కందపద్యాలు

అనుమానము కలిగినచో
వెనువెంటనెశోధనమును పెంచగ వలెనూ
కనుగొనవలెను సమస్యకు
అనువైన జవాబువెతికి ఆలోచనతో
అనుమానము అడుగడుగున
కనిపించునుశత్రువువలె కత నడుపుతునే
అనుభవమునమిత్రుడగుచు
ముందడుగుకు నడిపెడు నీతిని నేర్పునురా..
అనుమానమనుచు వెరువకు
మనసున యోచనను నడిపి మతిగెలిపిస్తే
అనుమానము మాయమగును
అనువగు జవాబు వలచును ఆనందముగా...
అనుమానము వెంటపడిన
వెనుకడుగును వేయకుండ బెదురును వదలీ
అనువగు పరిశోధనతో
పనుపున నిజము గ్రహించువిధముతెలుసుకో...
అనుమానము బీడుపొలము
అనువయినదికాదనుకొని ఆశ వదలకూ
అనువుగ తెలివి హలముతో
కనుగొనవలె సాగురీతి కల నిజమవురా...

ఘంటసాల పెంటయ్య తెలుగు బోధకులు ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, వికారాబాద్ జిల్లా. చరవాణి :9704869335.










## కార్గిల్ విజయ్ దివస్ఏత్రివేణి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం 1999 సంవత్సరం జూలై 26వ తేదీన భారత సైన్యం సాధించిన అద్భుత విజయం. కార్గిల్ పర్వత ప్రాంతాల్లో పాకిస్తాన్ సైనికులు భారత సైన్యంపై జరిపిన దాడికి దీటైన జవాబు కార్గిల్ యుద్ధం ఈ యుద్ధంలో అమరులైన భారత జవాన్లను స్మరిస్తూ భారతదేశ విజయానికి వారు అర్పించిన త్యాగాలకు నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం మనం జూలై 26వ తేదీ ని కార్గిల్ విజయ్ దివసుగా జరుపుకుంటాం. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, సైనికుల వేషధారణలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అమరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు దేశభక్తి ఎదురైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాకిస్తాన్ లాంటి దాయాది దేశాలు కవింపు చర్య కారణంగా భారతదేశం యుద్ధం చేస్తుందే తప్ప భారత్ ఎవరిపైనా దాడికి పాల్పడదని శాంతియుతంగా భారతిని కవ్విస్తే భారీ మూ ల్యం తప్పదని మన సైన్యాలు రుజువు చేశాయని పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ యుద్ధాంతరం పాకిస్తాన్ ఏకాకి దేశంగా ప్రపంచం ముందు నిలబడిందని అంతేకాకుండా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించే ఒక వికృత రాజ్యాంగ ప్రపంచానికి తేటతెల్లం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని భారత అమరవీరులకు నివాళులు అర్పించారు.



## కార్గిల్ విజయ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అంజనీమాత సేవాసమితి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-కార్గిల్ విజయ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో అచ్చంపేటలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మరణలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి అధ్యక్షత వహించగా, కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ "దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన కార్గిల్ వీరుల త్యాగాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలి. యువతలో దేశభక్తిని ప్రేరేపించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన తెలంగాణ బిడ్డ మేజర్ పద్మపాణి ఆచార్య సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు "వందే మాతరం", "భారత మాతాకీ జై", "జోహార్ కార్గిల్ అమర జవాన్లకు", "ఖబర్దార్ పాకిస్థాన్" అనే నినాదాలతో దేశభక్తిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, ఓబులశెట్టి హేమలత, శివా కృష్ణవేణి, వడిత్యవత్ మంగమ్మ, రాజపుత్ర సంగీతాబాయి, దాసపత్రి శకుంతల, మండికారి లక్ష్మీబాయి, భూపని చంద్రకళ, కవిత, మల్లమ్మ, బట్టి జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 27 జూలై 2025



# సాగర్ బీసీ గురుకులంలో విద్యార్థులకు నీటి కష్టాలు..

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) : ప్రజా గొంతుక న్యూస్: జులై: 26 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జున సాగర్ మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో రెండు రోజులుగా నీటి కొరతతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు.రెండు రోజుల క్రితం పాఠశాలలో మోటర్లు పాడైనా ఇప్పటివరకు రిపేర్ చేయించకపోవడంతో నీళ్లు లేక విద్యార్థులు చుట్టుపక్కల రోడ్డుమీద బకెట్లతో నీళ్ళు తెచ్చుకుని వాడుకుంటున్నారు.మూడు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ,సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి గురుకులాన్ని సందర్శించి పాఠశాలలో ఏ ఇబ్బందులు ఉన్నా తక్షణమే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.అయినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థులు వాపోతున్నారు.సంబధిత అధికారులు స్పందించి వెంటనే హాస్టల్లో నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి 10000 రూ ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తులు



గండీడ్ జులై 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామానికి చెందిన భక్తిమల్ల రామయ్య మరణించడంతో గ్రామస్తులందరు కలిసి 10000 రూ ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, మాజీ సర్పంచులు, దోమ వెంకటయ్య భక్తిమల్ల రాములు, గ్రామస్తులు, గోపికృష్ణ, చెన్నయ్య, శ్రీనివాసులు, వెంకటయ్య, నర్సింలు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు




# దేశ సేవలో వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకుఅండగాఉండడాని కి దాతలు ముందుకు రావాలి

మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంధి పాపిరెడ్డి........కోశాధికారి భాస్కర్ రెడ్డి(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 26

దేశ సేవలో ఉంటూ వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు అండగా ఉండడానికి దాతలు ముందుకు రావాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంధి పాపిరెడ్డి,కోశాధికారి భాస్కర్ రెడ్డి కోరారు.అమర జవాన్ల కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి నిర్వహించే కార్యక్రమాలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారునల్గొండ పట్టణం పానగల్ రోడ్డులోని జిల్లా సైనిక సంక్షేమ సంఘం భవనంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు.కార్గిల్ యుద్ధంలో మృతి చెందిన అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన లాన్స్ నాయక్ గోపయ్య చారి,మిట్ట శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.యోగ సింధుర్ ఫౌండేషన్ సహకారంతో వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి,భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సైనికుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.క్యాంటీన్ ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సి హెచ్ మరియు క్యాంటీన్లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.మాజీ సైనికులు,అమర జవాన్ల సంక్షేమం కోసం రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సైన్యంలో చేరాలన్న ఆసక్తి యువతలో కలుగుతుందన్నారు. సైనికుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు సేవాభావంతో ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యోగ సింధు ఫౌండర్ యోగ నారాయణ, ఫౌండేషన్ ప్రెసిడెంట్ శివ దుర్గాప్రసాద్, ఏడిఈ కట్కూరి శ్రీనివాస రెడ్డి, రామారావు,యోగా గురువు చంద్రశేఖర్, డాక్టర్ ప్రజా స్వాతి, డాక్టర్ చంద్రశేఖర్, సైనికుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కొల్లోజు వెంకటాచారి, జి సత్యనారాయణ రెడ్డి, చంద్రయ్య, రాములు, లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, కేశవులు, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలి

దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్.



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.విద్య సంస్థలు ప్రారంభం అయినప్పటికి విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన లోపం అని ఏద్దేవా చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచోకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికలో ఏన్నో మాయమాటలు చెప్పి మోసపురితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఆరు నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.దిశా నిర్దేశం చేయాల్సిన ఆ శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని వెల్లడించారు.రానున్న అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు జాతీయ రాష్ట్ర పరీక్షలు పటిష్టంగా నిర్వహించవలసి ఉంటుంది.ఇందుకు విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి.

బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగొనీ సురేష్ గౌడ్ డిమాండ్.
మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:26:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయకుండా బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు వారి వర్గాల వారిగా అనర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం ఎంతవరకు సమంజసం అని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోంగొని సురేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం గాగిల్లాపురం గ్రామంలో శనివారం రోజున అర్హులైనటువంటి నిరుపేద కుటుంబాల ఇండ్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ఎటువంటి అవకతవకలు జరగకుండా వాస్తవికమైనటువంటి అర్హులైన నిరుపేద కుటుంబాలను, దళితులను గుర్తించి వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు, అదేవిధంగా అనర్హులైన వారికి ఇండ్లను కేటాయించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టి వాటిని తిరిగి మళ్లీ అర్హులైన దళిత కుటుంబాలకు మాత్రమే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి,బాలకృష్ణ,రాజు,రవి,శివ,కనకయ్య,బాబు,ప్రశాంత్,స్వామి,శ్రీహరి,శేకర్,కనకయ్య,తదితర ులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో.. గణపురం. మహేందర్ ముదిరాజ్

మహేశ్వరం మండల్ బీజేవైఎం ఉప అధ్యక్షులు గణపురం.మహేందర్ ముదిరాజ్, ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో నువ్వా నేనా అన్నట్టుగా.. సర్పంచ్ మరియు ఎంపీటీసీ పోటీలకు నేను సైతం సిద్ధంగా ఉన్నాను అని బీజేవైఎం మహేశ్వరం మండల్ ఉప అధ్యక్షులు పెద్దపులి నాగారం గ్రామ మాజీ వార్డ్ సభ్యులు.. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలలో తిరుగుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నేత గణపురం మహేందర్ రిజర్వేషన్ ఖరారైన వెంటనే సర్పంచ్ కీ పోటీ చేస్తానని తెలియజేయడం జరిగింది






# ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

టీ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు. ప్రజా గొంతుక న్యూస్, (జులై 26)సూర్యాపేట:తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గేజిటెడ్ ఆఫీసర్, పెన్షనర్స్, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, టీజీవి జెఎసి జాయింట్ సెక్రటరీ రామినేని వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం, తనే ఒప్పుకున్న విధంగా ప్రతి నెల 700 కోట్ల రూపాయలను విడుదల చేసి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మెడికల్ రీయింబర్స్మెంట్ మీద వేసిన సీలింగ్ ను వెంటనే ఎత్తివేసి మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల అకౌంట్ లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని 50 శాతం ఫిట్మెంట్ తో పి ఆర్ సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ ఆఫీసర్, పెన్షనర్స్ మరియు కార్మిక సంఘాల ఏ పిలుపు ఇచ్చిన అన్ని స్థాయిలలో ఉన్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాథమిక సభ్యులు, నాయకులు ఉపాధ్యాయులు పాల్గొంటారని హామీ ఇచ్చారు.



# పలు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి,శ్రీనివాసరావు సామినేని చెన్నకేశవరావు యువజన నాయకుడు గుండ్ల రత్నబాబు, కలపాల వరప్రసాద్ నారాయణ దావీదు మంద కాంతారావు నాగేశ్వరరావు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియాకోసం రైతుల కష్టాలు లావణ్య జగన్



కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న రైతులు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లో.. విలేకరులకు అందజేసిన ప్రకటనలో... బిఆర్ఎస్ పార్టీ మహిళ ఉప అధ్యక్షురాలు లావణ్య జగన్ మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లా %డ%వికారాబాద్ జిల్లా లో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు తమ పంట పొలాల్లో పెట్టిన పంటలకు యూరియా ప్రభుత్వం సరైన స్థాయిలో అందించకపోవడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చంటి బిడ్డలతో రోడ్లపై లైన్లో నిలబడి తమ పోలాలకు ఎరువులు తీసుకుపోతున్నారు.ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఇంత కష్టపడి లైన్లో నిలబడినప్పటికీ ఒకటి రెండు బ్యాగుల కంటే ఎక్కువ దొరకడం లేదని రైతులు వాపోయారు.



# నకిలీ ఎరువులను అమ్మితే కేసులు నమోదు చేస్తాం.

రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి..ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి డా.శరత్ ప్రజా గొంతుక//హత్నూర// జిల్లాలో రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి,ప్రభుత్వ గిరిజన సంక్షేమ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా.శరత్ హెచ్చరించారు. సంగారెడ్డి నుండి మెదక్ వెళుతున్న మార్గమధ్యంలోని హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణంలోని చంద్రయ్య ఫర్టిలైజర్ ఎరువుల విత్తనాల డీలర్ యజమాని దుకాణంలో అకస్మాత్ తనిఖీలు నిర్వహించారు. ఎరువుల షాపులోని లైసెన్సు. స్టాక్, రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డి ఏ పి, ఇతర పురుగుల మందులు ఫర్టిలైజర్ స్టాక్ ను, సీడ్స్ డీలర్స్ పక్కగా మెయింటైన్స్ చేయాలన్నారు, ఫర్టిలైజర్ యజమానులు రైతులకు ఎరువులు అమ్మకాలపై రిజిస్టర్ స్టాక్ బోర్డ్ ను మరియు ఈపాస్ మిషన్ ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు అమ్మకాలపై సరిగా ఉన్నాయా లేవని తనిఖీలు చేశారు. అదేవిధంగా ఫర్టిలైజర్ యజమానులకు రోజురోజు ఎరువుల స్టాక్. మరియు ధరల పట్టికను నోటీస్ బోర్డ్ పై ఉండే విధంగా చూడాలని సూచించారు, రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ఫర్టిలైజర్ యజమానులకు వ్యవసాయ అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి, శివ ప్రసాద్. డివిజన్ వ్యవసాయ అధికారి రమాదేవి. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్. తదితరులున్నారు.

# ఎన్ హెచ్ ఎం నాల్గవ తరగతి ఉద్యోగుల 15600 కు వేతనాలు పెంచాలి

-జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్-ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మరియు ఎన్హెచ్ఎం రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ డిమాండ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం పెంచాలి అని అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా కొంతమంది ఉద్యోగులకు జీతాలు పెంచుతూ జీవో ఇచ్చినప్పటికీ నాలుగవ తరగతి సిబ్బందిగా పనిచేయుచున్నటువంటి ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూపాయలు 15,600 రావాల్సి ఉన్నప్పటికీ కేవలం 10,400 మాత్రమే ఇచ్చే విధంగా జీవో తీసుకురావడం తీవ్ర అన్యాయమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా విమర్శించారు.నేడు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటీలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో దాదాపు 1000 మంది నాలుగో తరగతి సిబ్బంది ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కింద పనిచేయుచున్నారని వీరికి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయాలని వారు కోరారు.ఆర్ బి ఎస్ కే డ్రైవర్లకు వెంటనే వారికి రావలసిన అద్దే ఏడు నెలల బకాయిలు చెల్లించని లేని యెడల రాబోవు రోజులలో వాహనాలను నిలబదల చేసి సమయం నిర్వహించినట్లు వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎన్ హెచ్ ఎం లో అధికారులు ఈ సంస్థలో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఇందులో కొంత మందికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జీతాలు చెల్లిస్తూ కింది స్థాయికి ఉద్యోగుల మాత్రం వారి పొట్ట కొడుతూ శ్రమదోపిడికి గురిచేయుచున్నారని వారు విమర్శించారు.అనంతరం సమర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని చీఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ పద్మజా కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జనగాం జిల్లా అధ్యక్షురాలు గంగరబోయిన జ్యోతి, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు వెన్న మహేష్, ఆర్ బి ఎస్ కే డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు టి. రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి రమేష్,గణేష్, పద్మ, బాలకృష్ణ, సరస్వతి, చిరంజీవి శ్రీధర్ అజ్మీర్ విజయ నాయక్ బండి రాజేష్, సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు...



# అర్చకుని కుటుంబానికి 2,52000/రూ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రధాన అర్చకులుగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుట్ల రాజగోపాలచార్యుని కుటుంబానికి లక్ష్మీనగరం గ్రామస్తులు రెండు లక్షల 52 వేల రూపాయలు ఆర్థిక సహాయం గా అందజేశారు. లక్ష్మీ నగరం గ్రామంలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి కీలక పాత్ర పోషించి, గ్రామస్తులు అందరితో కలిసి మెలిసి ఉండే అర్చకులు రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు చనిపోవడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా ఆ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలనే సంకల్పంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో రెండు లక్షల 52 వేల రూపాయలు వసూలు చేసి అర్చకుని కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి కమలా రాజశేఖర్, సిరపు వీర రాఘవరెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రెడ్డి, గుడ్ల తాతారావు, పంపన శివరావ్, పంపన సరోజ, గోసుల అనసూయ, దల్లి హరిబాబు, పంపన పవన్, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక జమిలి పోరాటాలే దోపిడికి ప్రత్యామ్నయం

-సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే మార్గం-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల పాలకుల దోపిడీ విధానాలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయన్ని చూపిస్తాయని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రజా ఉద్యమాల నిర్మించాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు.ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర ప్లీనరీ సమావేశం కామ్రేడ్ ఎగ్గెని మల్లిఖార్జున్,ఐతం నాగేష్,మలోత్ ప్రత్యూష అధ్యక్ష వర్గంగా కరిమాబాద్ మున్నూరు కాపు సంఘం భవన్ లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలను కొనసాగిస్తూ ప్రజల ఆశలను అడియాశలు చేస్తున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరల భారం విపరీతంగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు.ప్రజల మధ్యన ఐక్యత లేకుండా కుల మత ప్రాంత విభేదాలతో రాజ్యాంగానికి వ్యతిరేకంగా మోడీ పాలన కొనసాగుతున్నదని నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటాలను ఐక్యంగా నడిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు.ఆ దిశలో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయని గత ప్రస్తుత పాలకులు హామీలకే పరిమితం అవుతూ జిల్లా అభివృద్ధిని విస్మరించారని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించుకోకుండా పేదలు తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకుంటే మాత్రం నానా బీభత్సం చేస్తూ నిర్బంధం ప్రయోగిస్తున్నారని రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను తీర్చి దిద్దుతామని గొప్పలు చెప్పి ఆచరణలో ప్రచార అర్భటం తప్ప చేసింది శూన్యమన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా పోరాటాలే ప్రజా సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటును ఇస్తాయని అన్నారు.అనంతరం పార్టీ నగర నిర్మాణం ప్రజా పోరాటాలపై కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ రిపోర్టు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ మంద రవి కన్నం వెంకన్న వంగల రాగసుధ మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి పరిమళ గోవర్ధన్ రాజు మాలోతూ ప్రత్యూష తాటికాయల రత్నం మాలి ప్రభాకర్ మహమ్మద్ ఇస్మాయిల్ నరసయ్య దాసు రవి రాజేందర్ యాదగిరి మాధవి స్వప్న లతోపాటు నగరంలోని ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీఎస్‌టిడబ్ల్యూటీయూ రాష్ట్ర మహాసభకు నాగర్‌కర్నూల్ జిల్లా నాయకుల రవాణా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌టిడబ్ల్యూటీయూ) రాష్ట్ర మహాసభలకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి నాయకుల బృందం రవాణా అయ్యింది. రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశానికి వారు హాజరయ్యారు.ఈ సమావేశంలో పలుప్రధాన అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా:రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నుకోవడంకాంట్రాక్టు ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్, టైం స్కేల్ అమలుభాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులు300కి పైగా విద్యార్థులు కలిగిన వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మారుస్తూ, బోధన, బోధనేతర సిబ్బంది నియామకంనూతన పిఆర్సి వెంటనే అమలుపెండింగ్ లో ఉన్న బకాయివేతనాల చెల్లింపుడైలీవేజ్ వర్కర్ల వేతనాల పెంపుకాంట్రాక్టు ఉపాధ్యాయుల బదిలీలుమన్ననూరు ఐటిడిఏకి ఐఏఎస్ స్థాయి ప్రాజెక్ట్ అధికారి నియామకం.కాంట్రాక్టు మహిళ ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవుల మంజూరు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ మైలురాయిగా నిలవనుందని నాయకత్వ వర్గం అభిప్రాయపడుతోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బయ్యన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, తిరుపతయ్య, మల్లేష్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు ఆంజనేయులు, బాలరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్ పాల్గొన్నారు. జిల్లా స్థాయి నుంచి అధ్యక్షుడు లింగస్వామి, కార్యదర్శి రాంలాల్, సభ్యులు నరేష్, లోక్య, ఆంజనేయులు తదితరులు మహాసభలో పాల్గొనడానికి బయలుదేరారు.

# కట్నం తిరిగిస్తేనే దహన సంస్కారాలు. మృతదేహంతో బంధువులు ఆందోళన




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణపూర్ పట్టణంలో శనివారం ఓ యువతికి సంబంధించిన విషాదకర ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మృతిచెందిన మహిళకు గతంలో అదే ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడు ముద్దసాని సురేష్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో 50 లక్షల నగదు, 30 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చినట్లు అమ్మాయి కుటుంబ సభ్యులు తెలిపారు.అయితే వివాహ అనంతరం సురేష్ వృద్ధి చేసిన కొన్ని అక్రమ కార్యకలాపాలు , కుటుంబ విభేదాల నేపథ్యంలో, అమ్మాయి తన తల్లిగారి వద్దే జీవితం కొనసాగిస్తూ వచ్చారు.తాజాగా ఆమె మృతిచెంది, శవాన్ని దహన సంస్కారాలకు తీసుకెళ్లే సమయంలో పెద్ద వివాదం చెలరేగింది. “సురేష్ తీసుకున్న కట్నాన్ని తిరిగి ఇవ్వాల్సిందే” అంటూ మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కట్నం తిరిగి ఇస్తేనే తమ కుమార్తె దహన సంస్కారాలు చేస్తామంటూ, లేకపోతే శవాన్ని సురేష్ ఇంటి ముందు పెట్టుకొని బైఠాయించేందుకు సిద్ధమవుతున్నట్లు కుటుంబ సభ్యులు హెచ్చరించారు.ఈ ఉదంతం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయకుండా ఉండేందుకు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పోలీసులు శవాన్ని ఏరియా ఆసుపత్రి ముందు ప్రతిష్టమైన బంధవస్తు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా ఏ లాంటి అల్లర్లు జరగకుండా చూసినారు అనంతరం ఇరువురు పెద్దమనుషుల సమక్షంలో 20 లక్షల రూపాయలు అతనికి ఉన్న ఆస్తికి సంబంధించిన బాండ్ ఇస్తానని హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని స్వగ్రాహం ఓదెలకు తీసుకువెళ్లినారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 27 జూలై 2025



# సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఫిర్యాదు చేసిన తిలక్ నగర్ వాసులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ పట్టణంలోని తిలక్ నగర్ 14 15 వార్డులలో నిర్మిస్తున్న ఎయిర్ టెల్ టవర్ వివాదాస్పదంగా మారింది సామాన్య ప్రజల భవిష్యత్తు కార్యాచరనకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నటువంటి టవర్ విషయమై వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురై అయోమయ స్థితిలో ఎలా జీవనం సాగించాలో తెలవక టవర్ రేడియేషన్ వల్ల జరిగే ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో అర్థం కాక అయోమయ స్థితి ఎదుర్కొంటున్నారని తిలక్ నగర్ వాసులు చింతిస్తున్నారు. కానీ స్థలం యజమాని పొనుగుపాటి అశోక్ ప్రజలు పడే మానసిక ఇబ్బందులను ఏ మాత్రం ఆలోచించకుండా తన స్వలాభం కోసం ఎంతమంది జీవితాలు నాశనం అయిపోయిన తనకు ఎటువంటి సంబంధం లేదని అహం భావం వ్యక్తం చేసినారు. ఇట్టి విషయమై తిలక్ నగర్ ఎస్సీ ఎస్టీ యువకులు ప్రజలు చాలా ఉత్సాహంగా అచ్చట నిర్మించే ఎయిర్టెల్ టవర్ ను నిలుపుదల చేయుటకు ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని శనివారం హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో కోలపూడి దయాకర్ దగ్గుపాటి బాబురావు కోల్లపూడి చంటి శ్రీనాథ్ కోల్లపూడి కళ్యాణ్ అలవాల నరేష్ మామిడి వసంత్ శిగ సత్యనారాయణ అలవాల ఉపేందర్ కోల్లపూడి కమలాకర్ కుంభ నరసమ్మ కుంభం గోపి వెంకటమ్మ నాయనమ్మ శ్రీను బిక్షం వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనపై స్థానిక యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు అమ్రాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐ శంకర్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు.వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఒక గౌరవప్రదమైన పదవిలో ఉన్నారు. అలాంటి వారిపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయడం శాంతిభద్రతలకు ముప్పుగా నిలవనుందని పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చట్ట విరుద్ధమైనవని పేర్కొంటూ, వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులో పాల్గొన్నవారిలో ఎన్ఎస్‌యుఐ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు మండలి శివ, నాయకులు లడ్డూ యాదవ్, అవుట వెంకటేష్, హనుమంతు, బియ్యని అనిల్, ప్రభాకర్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డు గ్రహీత జాజాల బాలయ్య ని సన్మానించిన యాకుబ్ పాషా



మన సాక్షి గొంతుక
ప్రతినిధి/జనగామ:తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఇండియన్ కల్చర్ నేతృత్వంలో నిర్వహించిన శ్రీ నందమూరి తారక రామారావు పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాల2025 సందర్భంగా నంది అవార్డును అందుకున్న మన జనగామ ముద్దుబిడ్డ పంబాల కళా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న మద్దూరు మండలం లద్నూరు గ్రామానికి చెందిన కళాకారుడు జాజాల బాలయ్య కి జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించి వారు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు



# దశల వారీగా డివిజన్ లో అభివృద్ధి పనులు : కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి (ప్రతినిధి, జులై 26 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఉప్పలపాటిని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో దశల వారీగా మియాపూర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, రామరాజు, హరికృష్ణ, రామిరెడ్డి, నాగరాజు, రమణ రెడ్డి, కృష్ణ కుమార్, ఈశ్వరయ్య, జనీభాష, సచిన్ కుమార్, రఘు రామరాజు, వెంకట్, వేణు, ఎన్ నాగరాజు, అమర్, శ్రీనివాస్, వరలక్ష్మీ, కృష్ణ మూర్తి, ఫ్రాన్సిస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# తమ్మిశెట్టి మల్లికార్జున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి తమ్మిశెట్టి మల్లికార్జున్ పుట్టినరోజు సందర్భంగా జనగామ బీఆర్ఎస్ నాయకులు శనివారం వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్,పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్తా,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు,నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా పాల్గొన్నారు.




# స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని ఆమె కోరారు,ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు.ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.



# హొషినో ఎలివేటర్లు , ఎస్కలేటర్లు ఆఫీస్ ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి (ప్రతినిధి, జులై 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టిఎన్జీవోస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హొషినో ఎలివేటర్లు %ర% ఎస్కలేటర్లు ఆఫీస్ ను శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన రాజ్ కుమార్ వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇలాంటి చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందడం వల్ల, స్థానిక ప్రజలకు సేవలతో పాటు ఆర్థికంగా మద్దతు కూడా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం యువతకు ఉపాధి కల్పించడానికి ముందుకు రావడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు. అలాంటి సంస్థలు స్థానికంగా ఏర్పడితే, మౌలిక సదుపాయాల అభివృద్ధి జరిగే అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. వ్యాపార రంగంలో యువత పోటీగా ముందుకు రావాలని, ప్రభుత్వ సహకారం కూడా వారి పట్ల ఉండేలా తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ వర్గీస్, కృప రక్షణ, ప్రేమ కుమార్, సీనియర్ నాయకులు రాజేందర్, గోపి, శేఖర్, రంగస్వామి, సుమన్, ప్రసాద్, నగేష్, బాబు, రామకృష్ణ, కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మైనారిటీ గురుకుల పాఠశాలలో మాక్ పోలింగ్

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై26//నర్సాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర(1) పాఠశాలలో పాఠశాల విద్యార్థి నాయకులు సహాయ నాయకులకు మాక్ పద్ధతిలో అట్టహాసంగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. పాఠశాలలో ఈ మాక్ ఎన్నికలు నిజమైన ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఎన్నికల సిబ్బంది పాత్రను నిర్వహించటం విశేషం. పాఠశాల విద్యార్థి నాయకుడి బరిలో ఆరుగురు విద్యార్థులు పోటీ పడగా.అందులో 10వ. తరగతి విద్యార్థి సుల్తాన్ అహ్మద్ 147 ఓట్లు మెజారిటీతో పాఠశాల విద్యార్థి నాయకుడిగా గెలుపొందాడు.మరో విద్యార్థి జ్ఞానేశ్వర్ 107 ఓట్లతో సహాయ విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యాడు. మెదక్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్.నర్సాపూర్ మైనారిటీ పాఠశాల1 ప్రిన్సిపల్ నసీమా షేక్ తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ మాక్ ఎన్నికలను సోషల్ ఉపాధ్యాయులు కె.రజని అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాల వసతులతో పాటు అద్భుతమైన విద్యను మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రజాస్వామ్య విలువలను నేర్పే విధంగా విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించేలా చేయాలని సూచించారు. ఈ మాక్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు.ఈ కార్యక్రమంలో.పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో మెప్పించిన నృత్య ప్రదర్శనలు

శేరిలింగంపల్లి,ప్రతినిధి, జులై 26 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ కిరణ్మయి బోనాల ఆధ్వర్యంలో రెండు రోజుల " భారతీయ నృత్యస్వయ మహోత్సవ" ఏ ఫెస్టివల్ ఆఫ్ పరంపర ఉత్సవాన్ని సనీవర్మ ప్రారంభించారు. పద్మశ్రీ అవార్డీ డాక్టర్ పద్మజ రెడ్డి శిష్య బృందం "కాకతీయం" నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. అనంతరం కిరణ్మయి బోనాల కుమార్తె లు పదవర్ణం రామచరితం ప్రదర్శించారు. ప్రెసిడెంట్ ప్రజ్ఞాభారతి శ్రీనివాస్ వెంట్రప్రగడ ముఖ్య అతిథిలుగా హాజరై కళాకారులను, గురువులను సత్కరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 27 జూలై 2025

# నల్లగండ్ల స్మశాన వాటికను అభివృద్ధి చేయాలనీ ఎమ్మెల్యే గాంధీకి వినతి



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 26 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ఎస్ సి బస్తి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ సందర్భంగా నల్లగండ్ల ఎస్ సి బస్తి కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో స్మశాన వాటిక ను అభివృద్ధి చేయాలని, ప్రహరి గోడ ను నిర్మించాలని, మంచి నీటి వసతి కోసం బోర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ విధి దీపాలను ఏర్పాటు చేయాలని, బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్ లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నల్లగండ్ల ఎస్ సి బస్తీ స్మశాన వాటిక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, నిధులు మంజూరు చేసి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, స్మశాన వాటిక లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, నల్లగండ్ల లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, స్మశాన వాటిక ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, స్నానపు గదులు, మంచి నీటి వసతి, దాహన సంస్కరణ వాటిక, విద్యుత్ దీపాలను సీసీ రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే తెలియచేసారు. త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, నల్లగండ్ల వాసులు రాజేంద్ర, ప్రభాకర్, డానియల్, చందర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 26 (ప్రజాగొంతుక) : బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం కొండాపూర్ లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలోని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి చేనుకున్నారు. అనంతరం ఆయనకు తాము సంఘీభావం తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అన్నారు. అనవసరంగా ఉద్రిక్త వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయరాదని ఆయన సూచించారు. రాజకీయంగా చేసే విమర్శలకు పత్రికాముఖంగా ఖండించాలి తమ వైఖరిని చెప్పాలని కానీ ఇలా ఉద్రిక్తతలు సృష్టించేలా దాడులు చేసేలా ప్రేరేపించడం అన్యాయమన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులామంతా సమిష్టిగా పోరాటం చేస్తూ పార్టీకి పూర్వం వైభవం తీసుకొస్తామన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవం కోసమే ఇందిరమ్మ ఇళ్లు

## పేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచన్నపేట మండలం, పడమటి కేశ్వాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విధ్యానాథ్ పాల్గొని, కొబ్బరికాయలు కొట్టి ,భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రామంలో కూడా ఒక్క నిరుపేదకు కూడా ఇల్లు ఇవ్వలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చుతుందని ఇది ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేసిందని రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో పథకాలు పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి నేరుగా ప్రజలకి అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు సుందు రవి, యూత్ అధ్యక్షులు కాయిత గణేష్,ఆరుగొండ విజయ్ కాంత్,బండారి భాస్కర్,రామ్ నర్సింలు, గిద్యాల రవి,కొమ్ము శ్రీధర్,ఎర్రోళ్ల రాజు, ఆరుగొండ సాయిరామ్, బైరి సంతోష్, కాయిత అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గర్నెపల్లి వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



